# ఒక్కసారి

ఒక్కసారి తొలకరి చినుకు పలకరిస్తే చాలు

మా పల్లె పచ్చని పరికిణీతో పరుగులు తీస్తుంది

ఒక్కసారి ప్రకృతి కాంత తొంగి చూస్తే చాలు

కష్టాల కడలి లాంటి మా జీవితాలలో సంబరాలు కనువిందు చేస్తుంది

ఒక్కసారి చదువుల తల్లి వీణ మీటితే చాలు

మా పిల్లల జాతకాలలో సంతోషం ఊయలూగుతుంది

ఒక్కసారి లక్ష్మీ దేవి మా ఊరొస్తే చాలు

పడమటి మా బతుకులకు తూరుపు దొరుకుతుంది.

ఒక్కసారి మానవత్వం మా ఊరొస్తే చాలు

మరకలు పడ్డ మా మనసులకు మనిషి విలువ తెలుస్తుంది.

మీ **మహర్షి** (కలం పేరు)

ప్రకాశ మూర్తి గుడిపాల, చిత్తూరు